**Eenadu**

# రైల్వేల్లో మరో 20వేల ఉద్యోగాలు

- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి

**దిల్లీ:** రైల్వేల్లో ఉద్యోగ నియామకాల సంఖ్య భారీగా పెరగనుంది. ఇప్పటికే ప్రకటించిన 90వేల ఉద్యోగాలకు అదనంగా మరో 20వేల పోస్టులను భర్తీ చేయనున్నట్లు రైల్వే మంత్రి పీయూష్ గోయల్ గురువారం వెల్లడించారు. దీంతో భర్తీ చేయనున్న రైల్వే ఉద్యోగాలు మొత్తం లక్షా పదివేలకు చేరుకోనున్నాయి. కొత్తగా ప్రకటించనున్న వాటిల్లో.. రైల్వే పోలీస్ ఫోర్స్ (ఆర్పీయఫ్)లో 9వేలు, రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్‌ఫోర్స్ (ఆర్పీఎస్‌యఫ్)లో 10వేలకు పైగా పోస్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ ఖాళీలకు సంబంధించిన అధికారిక ప్రకటన మే నెలలో రానుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకటించిన గ్రూప్ సిలోని అసిస్టెంట్ లోకో పైలట్, టెక్నికల్ (26,502), గ్రూప్ డి లోని(62,907) పోస్టులకు ఆన్‌లైన్లో దరఖాస్తు గడువు ఈ నెల 31 తేదీతో ముగియనుంది. ఇప్పటి వరకూ రెండు కోట్ల దరఖాస్తులు అందినట్లు రైల్వే అధికారుల సమాచారం.